# ఉప్పొంగిన దేశభక్తి..

- ఘనంగా గణతంత్ర వేడుకలు
- రెపరెపలాడిన మువ్వన్నెల జెండా
- జెండాను ఎగురవేసిన ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, బుయ్యని మనోహర్‌రెడ్డి
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు


వికారాబాద్: కోర్టు కార్యాలయంలో ప్రధాన న్యాయమూర్తి సుదర్శన్


వికారాబాద్: ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ కోటిరెడ్డి


వికారాబాద్: బీఆర్ఎస్ కార్యాలయ ఆవరణలో మాజీ ఎమ్మెల్యే ఆనంద్


వికారాబాద్: మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల


పరిగిలో జాతీయజెండా ఎగురవేస్తున్న జడ్పీటీసీ హరిప్రియ


ధారూరు తహసీల్దార్ కార్యాలయంలో


పరిగిలోని క్యాంపు కార్యాలయంలో జాతీయజెండా ఎగురవేసి వందనం చేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి


పరిగి, జనవరి 26: పరిగి నియోజకవర్గంలో శుక్రవారం గణతంత్ర వేడుకలు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ శాఖల, ప్రైవేటు కార్యాలయాలపై మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పరిగిలోని మున్సిఫ్‌కోర్టు వద్ద ఇన్‌చార్జి జూనియర్ సివిల్ జడ్జి శృతి దూత, క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి, తమ నివాసం ఆవరణ లో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి , ఆయా ప్రభుత్వ కార్యాలయాలపై అధికారులు జాతీ య పతాకాన్ని ఎగురవేసి వందనం చేశారు. పరిగిలోని మిని స్టేడియంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పరిగి నియోజకవర్గాన్ని రూ.10వేల కోట్లతో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. వికారాబాద్–కృష్ణా రైల్వేలైన్ నిర్మాణానికి సంబంధించిన సర్వే పనులు పదిహేను రోజులలో ప్రారంభమవుతాయని అన్నారు. నేవీ రాడార్ కేంద్రం సైతం మంజూరైందన్నారు. పరిగి నుంచి షాద్‌నగర్ వరకు జాతీయ రహదారి


కొడంగల్: కడా కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి

ఏర్పాటు చేసేలా కృషి చేస్తానని చెప్పారు. పరిగిలో ఎంపీపీ అరవిందరావు, జడ్పీటీసీ హరిప్రియ, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, పీఏసీఎస్ చైర్మన్ కె.శ్యాంసుందర్‌రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు సిద్దాంతి పార్థసారథి, ఎస్పీ బాబయ్యా, ఎ.సురేందర్, ఆర్.ఆంజనేయులు, బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, తహసీల్దార్ రామారావు, ఎంపీడీవో శేషగిరిశర్మ తదితరులు పాల్గొన్నారు. పూడూరు మండల కేంద్రంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఎంపీపీ మల్లేశం, జడ్పీటీసీ మలిపెద్ది మేఘమాల, పీఏసీఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో ఉమాదేవి, కులకచర్లలో జరిగిన వేడుకలలో ఎంపీపీ సత్యమ్మ, జడ్పీటీసీ రాందాస్‌నాయక్, తహసీల్దార్ మురళీధర్, పీఏసీఎస్ చైర్మన్ నాగరాజ్, స్థానిక సర్పంచ్ సౌమ్య వెంకట్రామిరెడ్డి, ఎంపీడీవో నాగవేణి, నాయకులు శేరి రాంరెడ్డి, హరికృష్ణ, కృష్ణగౌడ్, వెంకటేశ్, దోమ మండల కేంద్రంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎంపీపీ అనుసూయ, తహసీల్దార్ పురుషోత్తం, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.


పరిగిలో జాతీయజెండా ఎగురవేస్తున్న ఎంపీపీ అరవిందరావు

తాండూరు: తాండూరు, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్ మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, ఆస్పత్రులు, రాజకీయ పార్టీ కార్యాలయాలు, పాఠశాల, కళాశాలలపై నేతలు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులు మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థుల స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణ ఆకట్టుకుంది. దేశ భక్తి ఉట్టిపడేలా మార్చ్‌ఫాస్ట్‌తో పాటు దేశ భక్తి పాటలు, నినాదాలు హోరెత్తాయి. స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన సామూహిక రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు కన్న కలలు నిజం చేయడానికి మనం కంకణ బద్దులం కావాల న్నారు. మన దేశంలో సర్వమతాలు, కులాల వారు ఎంతో సమైక్యతతో కలిసి మెలసి ఉంటూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో తాండూరును మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, రాజకీయపార్టీల నేతలు, తదితరులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే పంజుగుల రోహిత్‌రెడ్డి నియోజకవర్గంలోని సర్పంచ్‌లను ఘనంగా సన్మాంచారు. ఈ సందర్భంగా ఆయన


పూడూరు మండల పరిషత్ కార్యాలయంలో..


తాండూరు: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

మాట్లాడుతూ బీఆర్ఎస్ సర్కార్ గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధిని తెలి పారు. అందుకు సంహకరించిన ప్రజా ప్రతినిధులుకు కృతజ్ఞతలు తెలిపారు. 24 గంటలకు తాండూరు ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు.

**వికారాబాద్:** నియోజకవర్గంలోని వికారాబాద్, ధారూరు, మోమిన్‌పేట, బం ట్వారం, కోట్‌పల్లి, నవాబుపేట, మర్పల్లి మండలాల్లో విద్యార్థులు ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఎస్పీ కార్యాలయ పరేడ్ గ్రౌండ్‌లో కలెక్టర్ సి.నారాయణరెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ కోటిరెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల, బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఆనంద్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో


పరిగిలోని తమ నివాసం ఆవరణలో జాతీయజెండా ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి

చైర్మన్లు, ప్రిన్సిపాళ్లు జెండావిష్కరణ చేశారు. అదే విధంగా ఎంపీపీలు, జడ్పీటీలు, తహసీల్దార్లు, ఆయా శాఖల అధికారులు జెండావిష్కరణ చేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. దేశ నాయకుల వేషాధారణలో చిన్నారులు అందంగా అలరించారు. ఏర్పాట్లు చేసిన కార్యక్రమంలో చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కోర్టు కార్యాలయ ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సుదర్శన్ జెండావిష్కరణ చేశారు. అనంతరం గౌరవ వందనం చేశాసి, జాతీయ గీతాన్ని ఆలపలించారు.

**కొడంగల్:** నియోజకవర్గ పరిధిలోని కొడంగల్, బొంరాస్‌పేట, దౌల్తాబాద్ మండలాల్లో గణతంత్ర వేడు కలను ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఘనంగా జరుపుకొన్నారు. పట్టణంలోని కడా కార్యాలయంలో మొదటి సారిగా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి జెండా ఎగరవేశారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని మార్కెట్‌యార్డ్, ఫైర్ స్టేషన్, ఎంపీడీవో, పీఏసీఎస్, మున్సిపల్, తహ సీల్దార్ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కడా


దోమ తహసీల్దార్ కార్యాలయంలో..

ప్రత్యేకాధికారి మాట్లాడుతూ జనవరి 26 చారిత్రకమైన రోజని, రాజ్యాంగం అమలుతో సంపూర్ణ స్వరాజ్యంగా ప్రకటించుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్‌ను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని తెలిపారు. పట్టణంలో క్రేన్ యజమానులు, డ్రైవర్‌లు దేశభక్తిని చాటుతూ క్రేన్ సాయంతో భారీ జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో పాండు, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంఈవో రాంరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సీడీపీవో జయరాంలతో పాటు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు, ఆయాశాఖల అధికారులు, బొంరాస్‌పేట ఎంపీడీవో హెమీబాయి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.


కులకచర్ల తహసీల్దార్ కార్యాలయంలో..


బొంరాస్‌పేట : జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు


బొంరాస్‌పేట: వేడుకలో కేజీబీవీ విద్యార్థినుల ప్రదర్శన


తాండూరు: సర్పంచ్‌లను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి


పరిగి: ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన తెలంగాణ సాంస్కృతిక వారసత్వ సంపద శకటం


పరిగిలో విద్యార్థినుల బోనాల ప్రదర్శన


తాండూరు: విద్యార్థుల గౌరవ వందనం స్వీకరిస్తున్న ఆర్డీవో శ్రీనివాస్‌రావు


పెద్దేముల్ : మారేపల్లి తండాలో గ్రామస్థాయిలో విధులు నిర్వహిస్తున్న ఆయా శాఖల అధికారులను సన్మానిస్తున్న సర్పంచ్ పాండు నాయక్

## నూతన గ్రామపంచాయతీలు ప్రారంభం

దోమ, జనవరి 26 : దోమ మండల పరిధిలోని పలు గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ప్రారంభించారు. మోత్కూర్‌లో వైస్ ఎంపీపీ మల్లేశంతో కలిసి సర్పంచ్ కేశవులు, గుండాలలో ఎంపీటీసీ బసప్పతో కలిసి సర్పంచ్ సుజాతరెడ్డి, బుద్దాపూర్‌లో ఉప సర్పంచ్ రుక్మిణితో కలిసి సర్పంచ్ పాండు, పోతిరెడ్డిపల్లిలో సర్పంచ్ లక్ష్మి నూతన గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ పదవీ కాలంలో నూతన గ్రామపంచాయతీ భవనాలు మంజూరు కావడం.. వాటి నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రారంభించే అదృష్టం కలగడం సంతోషకరమన్నారు.మోత్కూర్ ఉప సర్పంచ్ శ్రీకాంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.


## రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి

**అంత్యక్రియలకు హాజరై పాడె మోసిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి**


లక్ష్మారెడ్డి పాడె మోస్తున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

కులకచర్ల, జనవరి 26 : కులకచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామానికి చెందిన లక్ష్మారెడ్డి నగరంలోని జిల్లెలగూడ ఉన్నత పాఠశాలలో ఎస్ఏ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. శుక్రవారం ఉదయం బండవెల్కిచర్ల గ్రామం నుంచి జెండావిష్కరణ కార్యక్రమానికి బైక్‌పై బయలుదేరిన లక్ష్మారెడ్డి కొందుర్గు మండలం రాంచంద్రాపురం వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. దీంతో బండవెల్కిచర్లలో విషాద ఛాయలు అలుముకున్నాయి. విషయాన్ని తెలుసుకున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి దంపతులు బండవెల్కిచర్లకు చేరుకొని భౌతిక కాయానికి నివాళులర్పించడంతోపాటు అంత్యక్రియలు అయ్యేదాక అక్కడే ఉండి కుటుంబసభ్యులను ఓదార్చారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులుతో కలిసి పాడె మోశారు. కాగా మృతి చెందిన లక్ష్మారెడ్డి భార్య బండవెల్కిచర్ల సర్పంచ్‌గా ఉన్నారు. లక్ష్మారెడ్డి మృతిపై గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలు పార్టీలు, సంఘాల నాయకులు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం



కొడంగల్, జనవరి 26: రక్తదానం ప్రాణదానంతో సమానమని ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జియోలైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా లయన్స్ క్లబ్, హైదరాబాద్ సిబ్బంది రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జియోలైఫ్ ఫౌండేషన్ ఆనంద్‌లాహోటీ, పీఏసీఎస్ అధ్యక్షుడు కటకం శివకుమార్, మాజీ జడ్పీటీసీ ఏన్గుల భాస్కర్, బీజేపీ నాయకులు పున్నంచంద్ లాహోటీతో పాటు ఓం ప్రకాష్ లాహోటీ, యష్ లాహోటీ, నందారం ప్రశాంత్, కేవీ రాజేందర్, జయతీర్థాచారి, దాము, ఓంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిగి సబ్‌జైల్ సూపరింటెండెంట్‌కు ఉత్తమ సేవా పురస్కారం



పరిగి, జనవరి 26 : తెలంగాణ జైళ్ల శాఖలో విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ అత్యుత్తమ సేవలు అందించినందుకు పరిగి సబ్‌జైల్ సూపరింటెండెంట్ ఎం.రాజ్‌కుమార్ శుక్రవారం హైదరాబాద్‌లో జైళ్ల శాఖ ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జైళ్ల శాఖ డీజీపీ డా.సౌమ్యమిశ్రా చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు.